ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
శుక్రవారం 16 ఆగస్టు 2024 | 5


అభివృద్ధి వైపు దూసుకుపోదాం : మంత్రి దుర్గేష్


సెల్యూట్ : గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్


వినువీధుల ఎగరాలి జెండా..


చిన్నారుల దేశభక్తి


స్టాల్స్ పరిశీలన


రంగంపేట మండలం వడిశలేరు పాఠశాలలో డ్రోన్‌తో జెండా ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న నాయకులు, విద్యార్థులు

జయహో..


ఆర్ట్స్ కళాశాల ఆవరణలో చిన్నారుల ప్రదర్శన


వందేమాతరం : 78వ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా జెండా ఎగురవేస్తున్న మంత్రి దుర్గేష్.. సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ తదితరులు

అంబరాన్నంటిన సంబరం

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 15 : జిల్లా వ్యాప్తంగా జెండా పండుగ ఘనంగా జరిగింది.. చిన్నా పెద్దా అందరూ జాతీయ జెండాలు చేతబూని జైహింద్..జైహింద్ అంటూ నినాదాలు చేశారు. గ్రామగ్రామాన జెండాలను ఎగురవేశారు.మదిమదిలోనూ స్వాతంత్ర్య కాంక్షను నింపారు. ప్రతి ఒక్కరూ దేశభక్తితో ఊగిపోయారు. ఇదిలా ఉండగా రాజమహేంద్రవరం ఆర్ట్సకళాశాల గ్రౌండ్స్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. కూట మి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలిసారిగా చేసే అతి పెద్ద కార్యక్రమం కావడంతో ఈ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. జాతీయ పతాకాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. అటుపై శాంతి కపోతాలను, మువ్వన్నెల బెలూన్లను మంత్రి దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ డి.నరసింహకిశోర్, కమిషనర్ కేతన్ గార్గ్ గాలి లోకి వదిలారు. అనంతరం జిల్లా పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. పోలీస్ పరేడ్‌ను ప్రత్యేకవాహనంలో పరిశీలన చేశారు. పోలీసుల కవాతు నుంచి వందనం స్వీకరించారు. డాగ్ స్క్వాడ్ శునకం గోల్డి మంత్రికి బొకే అందజేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశానికే ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విజనరీ కలిగిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల సారథ్యంలో రాష్ట్రాన్ని వికసిత ఆంధ్రప్రదేశ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. అభి వృద్ధి సంక్షేమం రెండుకళ్లుగా ముందుకు సాగుతున్నామని గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యంసాధిస్తామన్నారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను సత్కరించారు. కార్యక్రమంలో జేసీ చిన రాముడు, కమిషనర్ కేతన్ గార్గ్,రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థుల ప్రదర్శన

ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం

అవార్డు గ్రహీతలు వీరే..

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లాలో ఉత్తమ అధికారులకు అవార్డులను మంత్రి దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ అందించారు. 72 విభాగాల్లో 377 మందికి అవార్డులు అందజేశారు. కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, డీఆర్వో జి.నరసింహులు, ఆర్ డీవో ఏ.చైత్రవర్షిణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.లక్ష్మి శివజ్యోతి, ఆర్.కృష్ణ నాయక్,ఎం.మాధురి, ఆర్.వెంకటరమణ నాయక్, డీఎంహెచ్ వో వెంకటేశ్వరరావు, టూరిజం ఆర్‌డీ వి.స్వామినాయుడు, డీసీవో పి.శ్రీరాములు, జాయింట్ డైరెక్టర్ అండ్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎల్.అప్పల కొండ, డీఈవో కే.వాసుదేవరావు, ఏపీఈపీడీసీఎల్ ఎస్‌ఈ టీవీఎస్ఎన్ మూర్తి, డీసీ హెచ్ఎస్ డాక్టర్ ఎన్‌పి.పద్మశ్రీ రాణి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, మార్కెటింగ్ అధికారి ఎం.సునీల్ వినయ్,డిస్ట్రిక్ట్ ఫిషరీష్ ఆఫీసర్ కెవి కృష్ణారావు, ఐసీడీఎస్ పీడీ కే.విజయకుమారి, డీఎల్‌డీవోలు పి.వీణాదేవి, వి శాంతామణి, ఈఈ బీహెచ్‌ఎల్ సందీప్ రెడ్డి, సెబ్ అదనపు ఎస్పీ వి.సోమశేఖర్ అవార్డులు తీసుకున్నారు. కలెక్టర్ కార్యాలయ సిబ్బంది ఐ.సత్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ ఎస్వీ.రమణప్రసాద్, ఈవోపీఆర్‌డీ యు.గంగరాజు, సీనియర్ అసిస్టెంట్లు రవికుమార్,వంశీ,విద్య జూనియర్ అసిస్టెంట్ డి.మణిశంకర్,నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సత్యవేణి, ఎస్‌ఈ ఐ.పాండురంగరావు, సిటీప్లానర్ జీవీఎస్ఎన్.మూర్తి, డిప్యూటీ కమిషనర్ ఎస్వీ.రమణ, సెక్రటరీ కేటీ.సుధాకర్, ఆర్వో సిహెచ్ శ్రీనివాసరావు,ఎంహెచ్‌వో డాక్టర్ వినూత్న, సిటిమిషన్ మేనేజరు పి.రవిశంకర్, ఇంజనీర్ షేక్ మదర్షా ఆలీ, డీఈఈ టి.చంద్రశేఖర్ తదితరులు అవార్డులు అందుకున్నారు. అగ్రికల్చర్ డిపార్టుమెంట్ నుంచి ఏడీ బీకే మల్లికార్జునరావు, బి.రాజారావు, డి.జాన్ పాల్, బి.తాతారావు, జె.వెంకట్రావు, ప్రభు , ఎం.సూర్యకళ, వి.గౌరి శంకర్, ఏడీ డాక్టర్ జి.మోస్ వెస్లీ, డాక్టర్ ఐ.స్వామి శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డి.భాస్కర్ కుమార్, సూపరింటెండెంట్ నగీనా బేగం, శ్రీనివాస్ అవార్డులు అందుకున్నారు. పోలీస్ శాఖలో జిల్లా పోలీస్ శాఖ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్ఆర్ రాజు, అడిషనల్ ఎస్పీ ఏఆర్ డి.ప్రభాకర్, డీఎస్పీలు అంబికా ప్రసాద్, కే.శ్రీనివాసు లు, కే.భాస్కరరావు, సీఐ వి.శ్రీనివాసరావు, ఎస్ఐలు ఎంఆర్.ఆలీ ఖాన్, పి మనోహర్, టి.కృష్ణసాయి. ఏఎస్ఐలు పి.వెంకటేశ్వరావు, కే.రుకుమంతరావు, ఆరని మణికంఠ, ఎస్‌కే.సలీం, ఎస్.కృష్ణారావు, వి.కృష్ణ, డీవీ.రమణ, ఈ.రాంబాబు, సీ హెచ్.బాలాజీ. ఏ.భీమేశ్వరావు, కె.దిప్సింగ్ నాయక్, సీహెచ్.భవనారెడ్డి, జి.రవికుమార్, డి.వెంకట్రావు, టీవీ.రాయుడు, కే.శ్రీనివాసరావు, జీఎస్.రామకృష్ణ, వి.రాము, ఎంవీ.రమణ, ఎన్.శ్రీనివాసరావు, బి.సూర్యఅప్పారావు, ఏ.ప్రసాద్, రమణ, పి.శేషగిరిరావు, కే.రాజకుమార్, చంద్రశేఖరరావు,ఏజీఎస్.శ్రీనివాస్,కే.చెన్నయ్యబాబు,మహేశ్వరి,కానిస్టేబుళ్లు ఎం.శ్రీను,పి.రఘు, బి.శివచంద్రశేంకర్,ఎం.స్వామి, టీవీ.సత్యనారాయణ,వెంకటేశ్వరావు, రాజశేఖర్, వెంకటేశ్వరరావు,వెంకటేశ్వరరావు అవార్డులు అందుకున్నారు.


గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే ముప్పిడి పూలమాల

ఆకట్టుకున్న ప్రదర్శనలు

తొమ్మిది ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ప్రభుత్వ శాఖల ప్రగతిపై శకటాలు ప్రదర్శించారు. ప్రథమ స్థానంలో వ్యవసాయ శాఖ శకటం, ద్వితీయ స్థానంలో రుడా శకటం, తృతీయ స్థానంలో వైద్య ఆరోగ్యశాఖ శకటం నిలిచాయి. మెప్మా, జిల్లా గ్రామీణ నీటి సరఫరా, పశుసంవర్ధక శాఖ, హార్టికల్చర్, పాఠశాల విద్య జిల్లా నీటి యాజమాన్య శాఖ ల శకటాలు ప్రదర్శించారు. వాటితో పాటు మత్స్యశాఖ, పౌరసరఫరాలు, సహకార, బ్యాంక్, పరిశ్రమలు తదితర శాఖల స్టాల్స్ ఏర్పాటు చేశారు. జాతీయ స్ఫూర్తిని పెంపొందించేలా పలు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గాంధీ నగర్ మునిసిపల్ స్కూల్, ట్రిప్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్, బొమ్మూరు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ పాఠశాల, అక్షరశ్రీ స్కూల్, బీసీ వసతి గృహం బొమ్మూరు, సూర్యదీప్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి.


జిల్లాలో ప్రథమస్థానం సాధించిన వ్యవసాయ శాఖ శకటం


విద్యార్థులకు ఉత్తమ ప్రదర్శన అవార్డులు అందజేస్తున్న మంత్రి, కలెక్టర్





72 విభాగాల్లో 377 మందికి ఉత్తమ అవార్డులు

స్వాతంత్ర్య దినోత్సవం అంటే అందరికీ పండగే.. జనంతో పాటు జిల్లా వ్యాప్తంగా అధికారులకీ పండగే. ఎందుకంటే ఆ ఏడాది వారందించిన సేవలకు గాను ఉత్తమ అవార్డులు అందజేసి ప్రశంసిస్తారు. ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా 72 విభాగాల్లో ఉత్తమ సేవలందించిన 377 మంది అధికారులు, సిబ్బందిని అవార్డులకు ఎంపిక చేశారు. ఈ మేరకు ప్రత్యేక వేదికపై పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ అవార్డులు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా అధికారులంతా హాజరై అవార్డులు అందుకున్నారు.


రాజమండ్రిలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు


రాజానగరం పీహెచ్‌సీ వద్ద చిన్నారులతో ఎమ్మెల్యే బత్తుల


ధవళేశ్వరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల


పోతవరంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి


రామవరంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి



సౌత్ జోన్ డీఎస్పీగా భవ్య కిశోర్ బాధ్యతల స్వీకరణ

రాజమహేంద్రవరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): సౌత్ జోన్ డీఎస్పీగా భవ్య కిశోర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం ఎస్పీ నరసింహకిశోర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. పల్నాడు జిల్లా రేణిగుంటలో ఎస్‌డీపీవోగా విధులు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్, ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి ప్రాధాన్యం ఇస్తామన్నారు. జోన్‌లోని ఇబ్బందికర ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిరంతర నిఘా ఉంటుందన్నారు. రాత్రి వేళల్లో గస్తీని పటిష్టం చేస్తామని వెల్లడించారు.



కుమ్మేసిన వాన..

భానుడు గురువారం ఉదయం నుంచి తన ప్రతాపం చూపాడు.. దీంతో జనం ఉక్కిరి బిక్కిరి అయ్యారు. ఇదేం ఎండరా బాబూ అంటూ ఆపసోపాలు పడ్డారు. సాయంత్రం 5 గంటల వరకూ ఎక్కడా భానుడు తగ్గలేదు.. అయితే ఆ తరువాత ఒక్కసారిగా వాతావరణంలో మార్పువచ్చింది.. ఆ వెంటనే వరుణుడు నేనున్నానంటూ వచ్చేశాడు.. కుమ్మేశాడు.. ఏకంగా గంట సేపు వదలకుండా వానకొట్టింది. దీంతో జనం తడిచిముద్దయ్యారు.



శ్రావణ సందడి..

రాజమహేంద్రవరం మార్కెట్ గురువారం రాత్రి కొనుగోలుదారులతో కిటకిటలాడింది..శ్రావణ శుక్రవారం సందర్భంగా కొనుగోలు చేసేందుకు జనం ఎగబడ్డారు. పువ్వులు.. పండ్లు దుకాణాలు జనంతో కిక్కిరిసాయి. అమ్మవార్ల బుల్లిబుల్లి విగ్రహాలు మార్కెట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.చామంతి పువ్వుల ధరలకు రెక్కలొచ్చాయి. కొబ్బరికాయల ధరలు అమాంతం పెంచేశారు. సాయంత్రం ఐదు గంటలకు ఆరంభమైన రద్దీ రాత్రి 10 గంటల వరకూ అలాగే ఉంది..

నేడు జాంపేట అర్బన్ బ్యాంక్

నామినేషన్లు స్వీకరణ

రాజమహేంద్రవరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రవరం కేంద్రంగా రెండో ముఖ్యమైన జాంపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకవర్గం ఎన్నికల ప్రక్రియ ఆరంభమైంది.శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ నామినేషన్లు స్వీకరిస్తామని రాజమహేంద్రవరం డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్, ఎన్నికల అధికారి ఎం.జగన్నాథరెడ్డి తెలిపారు.17న పరిశీలిస్తామని, 18న ఉపసంహరణకు తుది గడువు అన్నారు. అదే రోజు పోటీదారులకు గుర్తులు కేటాయిస్తామని చెప్పారు.25న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ జరుగుతుందని, 26న ఎస్‌కేవీటీ కళాశాలలో ఓట్లను లెక్కిస్తామని చెప్పారు. 27న చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందన్నారు.జాంపేట ప్రధాన బ్యాంక్ కార్యాలయంలోనే నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. మొత్తం 12 మంది డైరెక్టర్లను ఓటర్లు ఎన్నుకుంటారన్నారు. బ్యాంక్‌లో సుమారు 32 వేలకు పైగా ఓటర్లు ఉన్నారన్నారు. ప్రధాన బ్రాంచి జాంపేట కాగా మోరంపూడి, ధవళేశ్వరం, సీతంపేట,అనపర్తి, గోకవరం, పెద్దాపురం, కాకినాడ ఏలూరు,కొవ్వూరుల్లో మొత్తం 10 బ్రాంచిలు ఉన్నాయన్నారు.బ్యాంక్ పరిధిలో బ్రాంచిలను మూడు నియోజకవర్గాలుగా విభజించారు.చైర్మన్ రేసులో బొమ్మన జయకుమార్ ఉన్నారు. ఆయన ప్రస్తుత చైర్మన్‌గా ఉన్నారు.

త్రివర్ణ సంబరం



మధురపూడి విమానాశ్రయంలో త్రివర్ణ ధగధగలు



జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

స్వాతంత్ర్య ఫలాలు ప్రతిబింబించాలి : పీడీజే సునీత

రాజమహేంద్రవరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలాలను నేడు అనుభవిస్తున్నామని, అందరం వారికి రుణపడి ఉంటామని.. ఆ స్ఫూర్తి ప్రతి కోర్టులోనూ ఉండే విభాగాల్లో ప్రతిబింబించే విధంగా ఉండాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టు ఆవరణలో గురువారం ఆమె జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి, దసరా, దీపావళి పండుగల మాదిరిగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనందకరమన్నారు. జ్యూడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాలులో జిల్లా కోర్టు పరిపాలన అధికారి ప్రసన్నకుమారి, జిల్లా కోర్టు ఆవరణలోని హాలులో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తవ్వ త వీరేంద్రనాథ్ జాతీయ జెండాను ఎగురవేశారు. కోర్టుల సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.



గోదావరిలో మువ్వన్నెల రెపరెపలు

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం భైరవపాలెం గోదావరిలో మత్స్యకారులు గురువారం స్వాతంత్ర్య వేడుకలు జరుపుకున్నారు. చేపలు వేటాడే బోట్లలో జాతీయ జెండాలు చేతబట్టి ర్యాలీ చేశారు. ఈ సంబరాలు అందరినీ ఆకట్టుకున్నాయి. - ఐ. పోలవరం

ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో

స్వాతంత్ర్య వేడుకలు



ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎడిషన్ ఇన్‌చార్జి, హాజరైన సిబ్బంది

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు15: ఎన్నో పోరాటాలు, సత్యాగ్రహాలతో అహింసా మార్గంలో సాధించుకున్న స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని, చరిత్రను భావితరాలకు తెలియజెప్పాల్సిన బాధ్యత మనమీద ఉందని ఆంధ్రజ్యోతి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్ ఇన్‌చార్జి బీహెచ్‌వీ మంగేష్ అన్నారు. రాజానగరం మండలం దివాన్‌చెరువు వెలుగుబంద రోడ్డులో ఉన్న ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత మహాత్మాగాంధీ చిత్రపటానికి ఎడిషన్ ఇన్‌చార్జి పూలమాలవేసి జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి మహనీయుల కృషిని గుర్తుచేస్తూ, ఎందరో త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్ర్య స్వేచ్ఛను పదిలంగా కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో యాడ్స్ మేనేజరు పీవీ కృష్ణారావు, సర్క్యులేషన్ మేనేజర్ బొబ్బా గోపాలకృష్ణ, ప్రొడక్షన్ మేనేజర్ రాజేంద్ర, సిస్టమ్ ఇన్‌చార్జి శివ, జిల్లా రిపోర్టర్స్ ఇన్చార్జి ఎన్ఎస్ఎన్ సత్యనారాయణ, డెస్క్ ఇన్‌చార్జులు కిరణ్, ధనుంజయ్, సబ్‌ఎడిటర్లు వీజీ మహేశ్వరరావు, జి.శేషగిరిరావు, రాజు, స్టాఫ్ రిపోర్టర్ పీఆర్ నాగేంద్ర, స్థానిక పాత్రికేయులు, సిబ్బంది పాల్గొన్నారు.



విమానాశ్రయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎయిర్‌పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వర్

మధురపూడి విమానాశ్రయం వద్ద

ప్రత్యేక అలంకరణ

కోరుకొండ, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం మధురపూడి విమానాశ్రయం వద్ద ప్రత్యేక అలంకరణ చేశారు. విమానాశ్రయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. విమానాశ్రయ డైరెక్టర్ జ్ఞానేశ్వర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు సిబ్బందితో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విమానాశ్రయంలో పనిచేసే సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాగా కాకినాడలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు మధురపూడి విమానాశ్రయానికి విచ్చేసిన జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఘనస్వాగతం పలికారు.



మౌంట్ ఎల్బ్రస్‌ను అధిరోహించిన భరణి

శిఖరాగ్రంపై జాతీయ పతాకం

అటవీశాఖ అధికారిణి సాహసయాత్ర

జిల్లా అటవీశాఖ అధికారిణి ఎస్.భరణి ఐరోపాఖండం ఎత్తయిన శిఖరం అయిన మౌంట్ ఎల్బ్రస్‌ను గురువారం మధ్యాహ్నం అధిరోహించారు. ఆమె శిఖరాగ్రంపై దేశ జాతీయ పతాకాన్ని విజయవంతంగా ఎగరవేశారు. ఆమె 5642 మీటర్ల ఎత్తును అధిరోహించారు.

- కాకినాడ కలెక్టరేట్

స్వాతంత్ర్య వేడుకలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ముఖ్యంగా కాకినాడలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమలోని అమలాపురంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరంలో మంత్రి కందుల దుర్గేష్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీసు కవాతులు, సాంస్కృతిక ప్రదర్శనలతోపాటు జిల్లా స్థాయిలో అధికారులకు వివిధ పురస్కారాలను అందజేశారు. ఆ దృశ్యాలివి..





కాకినాడలోని పరేడ్ గ్రౌండ్స్‌లో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్.. పక్కన సాంస్కృతిక ప్రదర్శన



రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో జాగిలం నుంచి బొకే అందుకుంటున్న మంత్రి కందుల దుర్గేష్



రాజమహేంద్రవరంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవలో సాంస్కృతిక ప్రదర్శన





అమలాపురంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల పరేడ్‌లో పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్, యానాంలో సాంస్కృతిక ప్రదర్శన





రాజవొమ్మంగి ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకల దృశ్యం.. ఉత్తమ సేవలందించిన ఉద్యోగికి ప్రశంసాపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే



300 అడుగుల జెండాతో ర్యాలీ

అన్నవరం, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని అన్నవరంలో వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 300 అడుగుల జాతీయ జెండాతో శ్రీశారదా విద్యాలయ విద్యార్థులతో భారీ ర్యాలీ గురువారం జరిగింది. ఉదయం 8 గంటలకు స్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ మెయిన్‌రోడ్డు మీదుగా దేవస్థానం కళాశాల మైదానంలో ముగిసింది. కార్యక్రమంలో వాసవీక్లబ్ సభ్యులు దాసరి మురళి, కడిమిశెట్టి సతీష్, ఉద్దగిరి చలమరాజు, బోనగిరి శ్రీనివాస్, శారదా విద్యాలయం కరస్పాండెంట్ కృష్ణవర్మ, తైక్వాండో కోచ్ కేవీ దాసరి నగేష్ పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తితో గిరిజనాభివృద్ధి కోసం

సమన్వయ కృషి : ఐటీడీఏ పీవో

రంపచోడవరం, ఆగస్టు15: మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో గిరిజనాభివృద్ధి కోసం సమన్వయంతో కృషిచేద్దామని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పిలుపునిచ్చారు. గురువారం రంపచోడవరం ఐటీడీఏలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. అనంతరం స్థానిక యువజన శిక్షణా కేంద్రంలో ఐటీడీఏ నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని రంపచోడవరం ఐటీడీఏ ద్వారా జరిగే గిరిజనాభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. గిరిజన అటవీ హక్కుల కల్పన దిశగా 19,613 మందికి 65,096 ఎకరాల అటవీ భూములకు హక్కులు కల్పించామని అన్నారు. విద్య, వైద్య తదితర మౌలిక వసతుల కల్పన కోసం నిరంతర కృషి జరుగుతోందని, పీఎం జన్మన్ పథకం ద్వారా 5264 మంది ఇళ్లు లేని వారిని గుర్తించి తొలివిడతలో 1298 మందికి గృహాలు మంజూరు చేశామన్నారు. కొండరెడ్ల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా చర్యలు అమలులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ పాల్గొన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టరు ఎస్.ప్రశాంతకుమార్, రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ అడహళ్లి, మాజీ ఎమ్మెల్యేలు నాగుళ్లపల్లి ధనలక్ష్మి, కోసూరి కాశీ విశ్వనాథ్, ఎంపీపీ బందం శ్రీదేవి, జడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ మంగా బొజ్జయ్య, గిరిజన సంక్షేమ ఇన్చార్జి జాన్‌రాజ్, ఏపీవో శ్రీనివాస్, ఏవో రమణ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తితో గిరిజనాభివృద్ధికి ప్రణాళికలు : ఎమ్మెల్యే

స్వాతంత్ర్య స్ఫూర్తితో తమ ప్రభుత్వం ద్వారా గిరిజనాభివృద్ధికి ప్రణాళికలను అమలు చేస్తామని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. గురువారం రంపచోడవరం ఐటీడీఏ నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వం గిరిజనాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిధిలో ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని అభినందించారు. అతిథులకు జ్ఞాపికలు అందించారు.

తొమ్మిది పశువులు, వ్యాన్ స్వాధీనం

గండేపల్లి, ఆగస్టు 15: గండేపల్లి జాతీయ రహదారిపై అక్రమంగా రవాణా చేస్తున్న పశువుల వ్యాన్‌ను గురువారం గండేపల్లి ఎస్ఐ శివనాగబాబు అడ్డుకుని తొమ్మిది ఎద్దులను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఎద్దులను సంరక్షణ నిమిత్తం గోశాలకు తరలించారు. ఈమేరకు దీనిపై కేసు నమోదు చేశారు. పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు. హైవేపై ఎప్పటికప్పుడు పోలీసు గస్తీ నిర్వహిస్తామని ఎస్ఐ తెలిపారు.



అగ్ని ప్రమాదంలో దగ్ధమైన బైక్, లారీ

లారీ ట్యాంకరు నుంచి డీజిల్ లీక్‌తో

అగ్నిప్రమాదం.. లారీ, బైక్ దగ్ధం

మండపేట, ఆగస్టు 15: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట బైపాస్ రోడ్డులో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో లారీ, బైక్ ఆహుతి అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాయవరం మండలం సోమేశ్వరానికి చెందిన అబ్బిరెడ్డి సింహాచలం తన లారీని మరమ్మతుల కోసం బైపాస్‌లోని ఒక మెకానిక్ షెడ్డులో ఉంచాడు. అక్కడ గ్యాస్ కటింగ్ పనులు చేస్తుండగా లారీ ట్యాంకరు నుంచి డీజిల్ లీకైంది. క్షణాల్లో మంటలు వ్యాప్తి చెందడంతో సమీపంలోని షెడ్ల నిర్వాహకులు పరుగులు తీశారు. వెంటనే మండపేట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపు చేశారు. ఏ మాత్రం ఆలస్యమైనా ట్యాంకు పేలి భారీ ప్రమాదమే సంభవించి ఉండేది. లారీ చెంతనే ఉన్న ఒక బైక్ పూర్తి దగ్ధం కాగా, రెండు బైక్‌లు లారీ దెబ్బ తిన్నాయి. రూ.8.5 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని మండపేట ఫైర్ ఆఫీసర్ హనుమంతరావు తెలిపారు.



వాడపల్లి వసంత మండపంలో స్వామి పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం



వాడపల్లి స్వామి ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు



ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకన్నకు కిరీటాలు అందిస్తున్న దాతలు

అంగరంగ వైభవంగా పవిత్రోత్సవాలు

తిరుచీ వాహనంపై శ్రీవారి విహారం

రెండో రోజు పవిత్రోత్సవ ప్రత్యేక పూజలు

ఆత్రేయపురం, ఆగస్టు15: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా రెండోరోజు గురువారం అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దోష పరిహారార్థం తిరుమల తరహాలో స్వామివారి పవిత్రోత్సవాలు వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఖండవిల్లి రాజేశ్వరవరప్రసాదచార్యులు బ్రహ్మత్వంలో క్రతువును వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించి ఫలపుష్పాలతో అలంకరించి వసంత మండపంలో స్వామివారి ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకం నిర్వహించారు. పవిత్రాలకు ప్రత్యేక పూజలు చేపట్టారు. విశ్వక్సేనపూజ, పవిత్ర ప్రతిష్ఠ, ప్రధాన హోమాలు, పంచామృతాభిషేకం తదితర కార్యక్రమాలను వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు నడుమ ఘనంగా నిర్వహించారు. ఉప కమిషనరు, ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్ చేతుల మీదుగా పవిత్రోత్సవ పూజలు నిర్వహించారు.

తిరుచీ వాహనం, వెండి కిరీటాలు...

స్వామివారి పవిత్రోత్సవాల్లో భాగంగా దాతలు సమర్పించిన తిరుచ్చి వాహనం, వెండికిరీటాలకు సంప్రోక్షణ పూజలు నిర్వహించి అలంకరించారు. పాలకొల్లుకు చెందిన తటవర్తి సుధాకరరావు-లక్ష్మీశారదదేవి దంపతులు స్వామివారికి తిరుచ్చి వాహనం బహూకరించారు. వాడపల్లికి చెందిన యెరుబండి రాజు, సూర్యకుమారి దంపతులు విశ్వక్సేనుల వారికి 200 గ్రాముల వెండి కిరీటం, ఉత్సవమూర్తికి కిలో వెండి కిరీటాలు తేతలి సోమసుందర్రెడ్డి, సుధ దంపతులు ఇచ్చారు.

ఏజెన్సీ సమాచారం


చింతూరులో ర్యాలీ నిర్వహిస్తున్న పీవో చైతన్య, ఏఎస్పీ తదితరులు

వాడవాడలా ఎగిరిన జాతీయ జెండా

చింతూరు ఆగస్టు 15: చింతూరు మండలంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. ఐటీడీఏ కార్యాలయంలో పీవో కావూరి చైతన్య, ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ రాహుల్‌మీనా, డీఎఫ్‌వో కార్యాలయంలో డీఎఫ్‌వో భవితతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలో జాతీయ జెండాలతో అధికారులు, విద్యార్థులు, వివిధ పార్టీల నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు.

కూనవరంలో..

కూనవరం, ఆగస్టు15: 78వ స్వాతంత్ర్య వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ జల్లి సత్యనారాయణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్, మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ హేమంత్ తదితరులు జెండా ఎగురవేశారు. వరదల సమయంలో విశిష్ట సేవలందించిన పలువురు అధికారులు చింతూరులో జరిగిన వేడుకల్లో చింతూరు ఐటీడీఏ పీవో చైతన్య చేతుల మీదుగా అవార్డులు తీసుకున్నారు.

వీఆర్ పురంలో..

వరరామచంద్రాపురం, ఆగస్టు15: స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్వాతంత్ర్య వేడుకలు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రం రేఖపల్లిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను, గ్రామ సచివాలయాల్లోను, ప్రభుత్వ పాఠశాలల్లో తివర్ణ పతాకాన్ని ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కారం లక్ష్మీ, తహశీల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారి మడకం రామకృష్ణ, వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య కార్యదర్శి కె.సరిత, అటవీశాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి అటవీశాఖ అధికారి పి.విజయమోహిని, ఏఎస్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో వి.హరిబాబు, 11 గ్రామ సచివాలయాల్లోనూ జెండా ఎగురవేశారు.



జిల్లా కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న ఎంపీడీవో, తహశీల్దార్

వరదల్లో సేవలందించిన వారికి ఉత్తమ సేవా పురస్కారం

వరరామచంద్రాపురం, ఆగస్టు15: గోదావరి వరదల సమయంలో వరద బాధితులకు అండగా ఉండి సేవలందించిన అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు అందించారు. వీఆర్ పురం మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.ఫణీంద్రకు, వరదల సమయంలో ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ సయ్యద్ మౌలానాఫాజిల్‌కు ఉత్తమసేవా పురస్కారం, వీఆర్వో వినోద్‌కు ప్రశంసాపత్రాన్ని అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు.

వై రామవరంలో..

వై.రామవరం, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని వై.రామవరం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కె.బాపన్నదొర ఆధ్వర్యంలో ఎంపీపీ కె.ఆనందరావు, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కె.సుధాకరరావు జాతీయ జెండా ఎగురవేశారు. యార్లగడ్డ, దాలిపాడు, కోట, పనసలపాలెం, వై.రామవరం ఆశ్రమ పాఠశాలలు, ఎంపీపీ పాఠశాలలు, జూనియర్ కళాశాల, పి.యర్రగొండ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలు, ప్రభుత్వాస్పత్రుల్లో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈవో తాతబ్బాయి దొర, ఉపాధి ఏపీవో సాయిబాబు, ఈవోపీఆర్డీ శివకుమార్, జడ్పీటీసీ కర్రా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు వలాల విశ్వమ్మ, ముర్ల జోగిరెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మారేడుమిల్లిలో..

మారేడుమిల్లి, ఆగస్టు15: 78వ స్వాతంత్ర్య వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మారేడుమిల్లి పోలీస్‌స్టేషన్‌లో సీఐ భీమరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వీరకిషోర్, ఏపీటీడబ్ల్యుఆర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సత్యవేణి, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.

ఎటపాకలో..

ఎటపాక, ఆగస్టు15: ఎటపాక మండలంలో గురువారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. గౌరీదేవి పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 78వ పేరుతో ప్రదర్శన నిర్వహించారు. ఉపాధి హామీ ఏపీవో సోడే రాఘవయ్యకు ఉత్తమ సేవ పురస్కారం పీవో చైతన్య అందించారు.

రాజవొమ్మంగిలో..

రాజవొమ్మంగి ఆగస్టు 15: రాజవొమ్మంగి మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి సుష్మ జాతీయ జెండాను ఎగురవేశారు. కాగా రాజవొమ్మంగి మండలంలో అధికారులు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు రాజవొమ్మంగి ఇంచార్జ్ తహశీల్దార్ అల్లు సత్యనారాయణ ఉత్తమ డిప్యూటీ తహశీల్దార్‌గా రంపచోడవరం ఐటీడీఏ వద్ద జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రశంసాపత్రం అందుకున్నారు. అలానే రాజవొమ్మంగి ఇంచార్జ్ ఈవోపీఆర్డి శ్రీనివాస్, ఉపాధిహామీ ఏపీవో సురేష్‌కుమార్‌లు రంపచోడవరంలో ప్రశంసాపత్రాలు అందుకున్నారు. అటు రాజవొమ్మంగి ఎంపీడీవో యాదగిరేశ్వరావు, స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ దుర్గారావులు జిల్లా కేంద్రం పాడేరులో జరిగిన స్వాతంత్య వేడుకల్లో కలెక్టర్, ఎస్పీ చేతులమీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే..

రాజవొమ్మంగి, ఆగస్టు 15: రాజవొమ్మంగి ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాలలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గురుకుల బాలికల కళాశాలలో, విద్యుత్‌నగర్‌లో ఏర్పాటుచేసిన వేడుకల్లో ఎమ్మెల్యే జెండాను ఎగురవేశారు.

మోతుగూడెంలో..

మోతుగూడెం, ఆగస్టు15: చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య, చింతూరు ఏఎస్పీ రాహుల్‌మీనా మోతుగూడెంలో జెండా ఎగురవేశారు. ఉద్యోగులు, విద్యార్థులతో ర్యాలీలో పాల్గొన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు 150 మందికి ప్రశంసాపత్రాలు అందించారు. అలాగే సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు జెండా ఎగురవేశారు. మోతుగూడెం డీఏవీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మల్లెల రఘురాం జెండా ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఆకేటి సీత జిల్లా పరిషత్ పాఠశాల, ఎంపీయూపీ పాఠశాలలో చైర్మన్లు జెండా ఎగురవేశారు.


మాట్లాడుతున్న జడ్జి బాబు

రంపచోడవరంలో..

రంపచోడవరం, ఆగస్టు 15: స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందాలని రంపచోడవరం జ్యుడిషియల్ కోర్టు మెజిస్ట్రేట్ పి.బాబు అన్నారు. స్వాంతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు

- వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- జాతీయ నాయకుల విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులు
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

రాజానగరం, ఆగస్టు 15: స్వాతంత్ర్య వేడుకలను గురువారం పలుచోట్ల ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలతో పాటు పలు వ్యాపార, వాణిజ్య సంస్థలు ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఎగురవేశారు. దేశ భక్తి గీతాలను ఆలపించారు. పలువురు చిన్నారులు ప్రదర్శించిన దేశ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను మననం చేసుకున్నారు. రాజానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలోని ఎంఈవో, వెలుగు, వ్యవసాయ, హౌసింగ్ కార్యాలయాలు సంయుక్తంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఎంపీపీ మందారపు సీతారత్నం ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎస్.లక్ష్మీ లావణ్య, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం(జీజీయూ)లో చాన్సలర్ కేవీవీ సత్యనారాయణరాజు, తూర్పుగోనగూడెంలోని ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ కళ్లం ఉపేందర్‌రెడ్డి, జీఎస్ఎల్ వైద్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు జాతీయ పతాకాలను ఎగురవేశారు. వైద్య విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. కానవరంలోని గాయత్రి విద్యా సంస్థలు, రాజానగరంలోని దివ్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మూర్తి, ప్రిన్సిపాల్ దేవిబంగారం, బర్ల సత్యనారాయణ, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

దివాన్‌చెరువు: నామవరంలోని భారతీయ విద్యాభవన్స్‌లో జరిగిన కార్యక్రమానికి రాజమహేంద్రవరం ఇస్కాన్ సంస్థ చైర్మన్ స్వామి శివానంద నిమైదాస్ విచ్చేసి జెండా వందనం అనంతరం కొద్దిసేపు మాట్లాడారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో భవన్స్ ప్రాంతీయ అధికారి మూర్తి, ప్రిన్సిపాల్ వీరేంద్రనాథ్ పాల్గొన్నారు. స్థానిక బీజాపురి టౌన్‌షిప్‌లో రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఆర్.వెంకటేశ్వరరావు, సంఘ సేవకుడు పెండ్యాల కృష్ణకుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాజు, వైస్ ప్రెసిడెంట్ నాయుడు, జాయింట్ సెక్రటరీ రవి, ట్రెజరర్ అప్పా రావు, సభ్యులు కాశీ, నాగరాజు, గోవిందు పాల్గొన్నారు.


గోకవరంలో జెండా ఎగురవేస్తున్న నాయకులు

రంగంపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వైస్ ఎంపీపీ రాయుడు రాంబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జడ్పీ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు వి.పార్థసారధి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ గెద్దాడ దుర్గారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో జడ్పీటీసీ పేపకాయల రాంబాబు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, ఎంపీడీవో పి.వెంకటరత్నం, ఉప సర్పంచ్ బలిరెడ్డి దుర్గారావు, ఉండవిల్లి గిరిబాబు, పోతుల చిన్ని, మైలవరపు సాయిరాం, మండవల్లి గుప్త, గుండుపల్లి ప్రసాద్ పాల్గొన్నారు. వడిశలేరు హైస్కూల్లో హెచ్ఎం దాట్ల అరుణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అక్కడ డ్రోన్ సహాయంతో జాతీయపతాకాన్ని ఎగురవేయడం ఆకట్టుకుంది. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవింద్ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కోటపాడులో యూపీ స్కూల్లో హెచ్ఎం పి.చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నాయకుడు ఆచంట వెంకటేష్ ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతుల అందించారు. పీహెచ్‌సీలో వైద్యురాలు బి.వేణుశ్రీలక్ష్మీ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ విజయ్‌కుమార్ జాతీయపతాకాన్ని ఎగుర వేశారు. జనసేన నాయకుడు గుండుపల్లి ప్రసాద్ సంతానం జెస్సీకాకృష్ణ, మాలవిక భరతమాత, భగత్‌సింగ్ వేషధారణలో ఆకట్టుకున్నారు.

బిక్కవోలు: పందలపాక సొసైటీ వద్ద ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సర్పంచ్ సబ్బారపు పద్మావతి, పడాల సూర్యనారాయణరెడ్డి, గుణ్ణం శ్రీనివాసచౌదరి, అనుసూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. కొమరిపాలెం సొసైటీ వద్ద సర్పంచ్‌ల సంఘ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పడాల రాము జెండాను ఎగురవేశారు. ఆరికరేవుల పంచాయతీలో సర్పంచ్ రెడ్డి నాగవేణికుమారి పారిశుధ్య కార్మికులను సత్కరించారు. జనసేన మండలాధ్యక్షుడు ఇందల వీరబాబు, కొర్ల వినాయకరావు, రెడ్డి శ్రీను పాల్గొన్నారు. బిక్కవోలు మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ రొంగల పద్మావతి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ బుద్ధాల కన్నారావు, ఎంపీడీవో విజయలక్ష్మీ, ఏవో కుమార్, ఎంఈవోలు సత్యనారాయణ, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. ఇళ్లపల్లి ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ తనుకు వీరవెంకటరమణ జెండాను ఎగురవేశారు. పాఠశాలకు తుమ్మలపల్లి గ్రామం నుంచి నడచి వస్తున్న కమిడి లతకు టీడీపీ నాయకుడు తనుకు శ్రీధర్ సైకిలును బహూకరించారు. హెచ్ఎం పప్పు శ్రీనివాసరెడ్డి, బీజేపీ నేత ఎం. శివరామకృష్ణంరాజు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమణి, పోలీస్‌స్టేషన్‌లో హౌస్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావు జాతీయ జెండాలను ఎగురవేశారు.

ధవళేశ్వరం: స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండా ఎగురవేశారు. గాంధీజీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు జీతం బకాయిలు లేకుండా ప్రతి నెలా అందించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వంలో పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పందూరి అప్పారావు, తలారి మూర్తి, ఆళ్ల ఆనందరావు, పిన్నంటి ఏకబాబు, సావాడ శ్రీనివాసరెడ్డి, ఎడ్ల మహేష్, బీరా జయప్రకాష్, అల్లంపల్లి ముత్యాలు, గుర్రాల వెంకట్రావు, పన్నాల వెంకటలక్ష్మి పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ టి.గణేష్, ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయం వద్ద ఎస్ఈ ఈ.శ్రీనివాసరావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

గోకవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ సుంకర శ్రీవల్లి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ పవన్‌కుమార్, తహశీల్దారు కార్యాలయం వద్ద


దివాన్‌చెరువులోని బీజాపురి టౌన్‌షిప్‌లో స్వాతంత్ర్య వేడుకలు

డిప్యూటీ తహశీల్దారు రజని, ప్రెస్‌క్లబ్ వద్ద అధ్యక్షుడు రౌతు పండు, డ్రైవర్స్ కాలనీలోని ఎంపీపీ పాఠశాల వద్ద ఎస్ఎంసీ చైర్మన్ నక్కా రామరాజు, రాజా కాన్వెంట్ వద్ద కరస్పాండెంట్ పి.సూర్యప్రకాశరావు, ఆదర్శ కళాశాల వద్ద చైర్మన్ ప్రగళ్ళపాటి కనకరాజు, ఆర్టీసీ డిపో వద్ద మేనేజర్ యు.రామన్నదొర, గోకవరం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కొమరం శ్రావణి, కృష్ణునిపాలెంలో టీడీపీ నాయకుడు కన్నబాబు, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ అశోక్, జ్ఞాన సరస్వతి పాఠశాల వద్ద కరస్పాండెంట్ కంచర్ల సూర్యప్రకాశరావు, బాబూ జగజ్జీవన్‌రామ్ కమ్యూనిటీ హాల్ వద్ద ఎంఎస్‌పీ మండలాధ్యక్షుడు గరబారపు శ్రీనివాస్‌తో పాటు పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.

అనపర్తి: మండలంలోని రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన నివాసంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గిరిడా గంగాభవాని ఆధ్వర్యంలోను, జడ్పీ హైస్కూల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. తదుపరి అనపర్తిలోని ఎన్డీయే కూటమి కార్యాలయం, గాంధీ బొమ్మ సెంటర్, పంచాయతీ కార్యాలయం, రాముడమ్మపేట, ఏరియా ఆసుపత్రి, జడ్పీ బాలుర హైస్కూల్లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని జెండా ఎగురవేశారు. స్వతంత్ర సమరయోధుల జీవిత విశేషాలను భావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. పలువురు వైద్యులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులకు మెడల్స్‌ను బహూకరించారు. కార్యక్రమాల్లో సిరసపల్లి నాగేశ్వరరావు, సత్తి దేవదానరెడ్డి, తమలంపూడి సుధాకరరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి, మల్లిడి ఆదినారాయణరెడ్డి, బాసి, కర్రి చిన్నారెడ్డి, నూతిక బాబూరావు, ఒంటిమి ప్రకాష్, సర్పంచ్ వారా కుమారి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామగురెడ్డి, హెచ్ఎం పులగం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కోరుకొండ: స్థానిక ప్రభుత్వ హైస్కూల్ వద్ద జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విచ్చేసి ముందుగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించి ఆపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గాదరాడ వీరభద్రాపురం పాఠశాల వద్ద విద్యాకమిటీ చైర్మన్ శివ, సచివాలయం వద్ద సర్పంచ్ దూది కాంతారావు, నర్సాపురంలో సర్పంచ్ కడియాల పాపారావు, బూరుగుపూడిలో ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి, కోరుకొండ సచివాలయం వద్ద సర్పంచ్ కర్రి లక్ష్మిసరోజ, జంబుపట్నంలో సర్పంచ్ వుల్లి అప్పన్నదొర, పశ్చిమగోనగూడెంలో సర్పంచ్ రొంగల దేవిక, దోసకాయలపల్లిలో సర్పంచ్ ధారా యశోదమ్మ, రాఘవాపురంలో సర్పంచ్ ముంద్రు సంధ్యారాణి, కోటికేశవరంలో సర్పంచ్ సింధుదివ్య, కాపవరంలో


రాజమహేంద్రవరంలో జెండా వందనం

సర్పంచ్‌జాజుల రాము జాతీయ పతాకాలను ఎగురవేశారు.

కడియం: మండలంలో శ్రీషిర్డీసాయి విద్యానికేతన్ పాఠశాల, డ్యాఫ్ని ఏషియాటిక్ స్కూల్లో జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు సిఏ రామకృష్ణ, టి.శ్రీలేఖ, చైర్మన్ తంబాబత్తుల శ్రీధర్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. విద్యార్థుల దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. కడియంలో సరార్ధర్ కాటన్ ఫార్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జాతీయ జెండాను నర్సరీ రైతులు, అసోసియేషన్ సభ్యులు ఎగురవేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు మల్లు పోలరాజు, పల్లా సుబ్రహ్మణ్యం, పుల్లా ఆంజనేయులు, మార్గాని సత్యనారాయణ, తడాల విష్ణుచక్రవర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో పనిచేసి నలుగురికి సహాయపడాలన్నారు. కార్యక్రమంలో పుల్లా పెద్ద సత్యనారాయణ, పాఠంశెట్టి చిన్న మహాలక్ష్మినాయుడు, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, కొత్తపల్లి నాగశివాజీ, పెనుమాక కొండబాబు, దాదా నాగేశ్వరరావు, గట్ల కృష్ణ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి తహశీల్దార్ రమ్య జెండాను ఎగురవేశారు. వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలోని తొర్రేడు, కాతేరు, వెంకటనగరం, హుకుంపేట, పిడింగొయ్యి, రాజవోలు, బొమ్మూరు, శాటిలైట్ సిటీ, కోలమూరు గ్రామ పంచాయతీల వద్ద గ్రామ కార్యదర్శులు, పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు పతాకాన్ని ఎగురవేశారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి, మిఠాయిలు పంచారు.

రాజమహేంద్రవరం కల్చరల్: స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు వద్ద చైర్మన్ చల్లా శంకరరావు, జాంపేట కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు వద్ద చైర్మన్ బొమ్మన జయకుమార్, జేఎన్ రోడ్‌లోని స్పోర్ట్ స్కేప్ గ్రౌండ్‌లో లెఫ్టినెంట్ కల్నల్ బి.సత్యనారాయణ, గౌతమి స్మార్ట్ స్కూల్ డైరెక్టర్ సుంకర మల్లికార్జున్, రాజమండ్రి ఆటోవర్కర్సు యూనియన్ ఆధ్వర్యంలో కోటగుమ్మం సెంటర్లో అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధరరావు జెండాను ఎగురవేశారు. జాంపేట గాంధీబొమ్మ వద్ద దేవాంగ సంక్షేమ సంఘం, స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. కార్యక్రమాల్లో పోలాకి పరమేష్, కె.సూర్యప్రకాశరావు, పడాల శ్రీనివాస్, పిల్లి శ్యామ్‌కుమార్, జామిశెట్టి గాంధీ, రొబ్బి విజయశేఖర్, ద్వారా పార్వతిసుందరి, కొమ్మన వెంకటేశ్వరరావు, మహంతి లక్ష్మణరావు, ప్రసాదుల హరనాథ్, సీఈవో మద్దాల విజయప్రతాప్ పాల్గొన్నారు. ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ జడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మైడా రాఘవేంద్రరావుకు ప్రొఫెసర్ సుబ్బారావు గోల్డ్ మెడల్ అందించారు.


రాజమండ్రి రూరల్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరం(ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ(పరిపాలన) ఎస్ఆర్ రాజశేఖర్ రాజు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. స్వాతంత్ర్య సమరయోధులు చిరస్మరణీయులని అన్నారు. ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఒక థీమ్‌ని కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని.. ఈ ఏడాది 'వికసిత్ భారత్' థీమ్‌ని విడుదల చేసిందన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలవాలనే లక్ష్యంతో ఆ థీమ్ ప్రతిపాదించారని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో జాతీ య పతాకాన్ని కమిషనర్ కేతన్ గార్గ్ ఎగురవేశారు. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విచ్చేసి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణత్యాగాలు చేసి మనకు స్వాతంత్ర్య ఫలాలు అందించారన్నారు. కమిషనర్ మాట్లాడుతూ త్యాగధనులైన స్వాతంత్ర్య సమరయోధులను ఎన్నటికి మరువకూడదన్నారు. అనంతరం వారు పారిశుధ్య కార్మికులకు యూనిఫాంలను అందించారు. వృత్తిపట్ల ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ సత్యవేణి, సిబ్బంది పాల్గొన్నారు. తిలక్‌రోడ్డులోని టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వాసు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పుట్టినరోజును నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, జనసేన నగర ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ, వైశ్రీను, రెడ్డి మణి పాల్గొన్నారు. నగరంలో గోల్డ్ జిమ్ చంద్రమౌళి ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహించారు. వేగంగా రన్ పూర్తి చేసిన 10 మందికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి బహుమతులు అందించారు. శ్రీరామ్ నగర్‌లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. నగరంలో అన్ని ముఖ్యకూడళ్లు, అన్ని డివిజన్లలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి.

రాజమహేంద్రవరం అర్బన్: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో సీపీఐ


కోరుకొండ హైస్కూల్‌లో ఎమ్మెల్యే బత్తుల జెండా వందనం

ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన అవసరం ఉందని జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అన్నారు. సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు కుంద్రపు రాంబాబు, కొండలరావు, సప్ప రమణ పాల్గొన్నారు. స్వాతంత్ర్య ఫలితాలు అందరికీ సమానంగా అందే వరకూ స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో పోరాటం కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అన్నారు. సీపీఎం కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని సీనియర్ నాయకుడు ఎస్ఎస్ మూర్తి ఎగురవేశారు. నగర కార్యదర్శి పవన్ పాల్గొన్నారు. విద్యుత్ కాలనీలోని రాజమహేంద్రవరం ఎంపీ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. క్వారీ సెంటర్‌లోని బీజేపీ కార్యాలయంలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు జెండా ఎగురవేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు పాల్గొన్నారు. మంగళవారపుపేటలో యరకల ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు జెండాను ఎగురవేశారు. కోటగుమ్మం సెంటర్‌లో పడాల శ్రీను, కాశే చిన్ని, అడపా రాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ కర్రి రామారెడ్డి ఎగురవేశారు. కళాశాల కరస్పాండెంట్ టీకే విశ్వేశ్వరరెడ్డి, మహిళా కళాశాల డైరెక్టర్ చల్లా సత్యవాణి, ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య పాల్గొన్నారు. నగరంలోని సుంకర భాస్కరరావు మునిసిపల్ హైస్కూల్లో విద్యా కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మీ నరసమాంబ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. హెచ్ఎం రొబ్బి సన్యాసిరావు, వర్రే శ్రీనివాసరావు, సైకాలజిస్ట్ సుంకర నాగేంద్రకిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా స్వాతంత్ర్య వేడుకల్లో ఆర్ట్స్ కళాశాలకు చెందిన రసాయనశాస్త్ర అధ్యాపకుడు బి.మల్లికార్జున, ఎన్‌సీసీ బాలుర విభాగం కేడెట్లు మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారని ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్‌కే తెలిపారు.

సీతానగరం: సీతానగరం పంచాయతీలో ఉదయం మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను, మంచినీటి ట్యాంకు ఆపరేటర్లను సన్మానించారు. చినకొండేపూడి విజయదుర్గ పబ్లిక్ స్కూలు విద్యార్థులు సీతానగరం బస్టాండ్ సెంటర్‌లో చేసిన మిలటరీ ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. అలాగే స్థానిక మండల పరిషత్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, సహకార సంఘాలలోను, పాఠశాలలోను జెండా వందన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సీతానగరం సర్పంచ్ కోంద్రపు ముత్యాలు, టీడీపీ నాయకులు వలవల రాజా, తోటలో రాజు, ఘంటా శ్రీనివాసరావు, పోలిన చక్రవర్తి, మద్దాల కొండలరావు తదితరులు పాల్గొన్నారు

అంకితభావంతో పనిచేయాలి: కలెక్టర్


జెండా ఎగురవేస్తున్న కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం రూరల్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో ప్రతిఒక్కరు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆమె ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా హర్‌ఘర్ తిరంగా వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. ఉద్యోగులకు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉన్నతాధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓర్పు, సాధనతో విజయం సాధ్యం: నన్నయ వీసీ


నన్నయ వర్శిటీలో జెండా ఎగురవేస్తున్న ఇన్‌చార్జి వీసీ

దివాన్‌చెరువు, ఆగస్టు 15: స్థానిక నన్నయ విశ్వవిద్యాలయంలో ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య వై.శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రతి విజయం వెనుక ఎంతో ఓర్పు, సాధన ఉంటుందన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ క్యాంపస్‌తో బాటు అనుబంధ కళాశాలల విద్యార్థులు దేశభక్తి గీతాలాపన, నృత్యప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొన్న తణుకు ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాల విద్యార్థిని ఈ.గీతికాదేవికి వీసీ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. అలాగే వర్శిటీలో నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

ఘనంగా 'కల్కి' 50 రోజుల పండుగ

రాజమహేంద్రవరం కల్చరల్ ఆగస్టు 15: ప్రభాస్ నటించిన కల్కి చిత్రం 50 రోజుల వేడుకను గురువారం సిటీ ప్రభాస్ ఫాన్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక అశోక థియేటర్ ఆవరణలో ప్రభాస్ అభిమానులు, థియేటర్ యాజమాన్యం సమక్షంలో కేక్ కట్ చేశారు. ఫ్యాన్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.దేవీ ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల రూ.1200 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించిన సినిమా కేవలం కల్కి మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డి.మురళీకృష్ణ, పవన్‌కుమార్, దిలీప్, గోపాల్, రెబెల్ శ్రీను, రవి, నాని తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

ఏపీ బేవరేజ్ కార్పొరేషన్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్

రాజమహేంద్రవరం రూరల్, ఆగస్టు 15: ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ బేవరేజ్ కార్పొరేషన్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.భాస్కర్ డిమాండ్ చేశారు. ధవళేశ్వరం శ్రీతులసి హరి కళ్యాణమండపంలో గురువారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ ఆత్మీయ సమావేశంలో ఆయనతోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాశాల రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, డిప్యూటి జనరల్ సెక్రటరీ చంద్రారెడ్డి, కోశాధికారి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అక్టోబరు 1 నుంచి నూతన మద్యం పాలసీ తీసుకుని వస్తామని ప్రకటించడంతో బేవరేజ్ సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. రామచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన మద్యం విధానాన్ని తీసుకువచ్చి తమ ఉద్యోగాలు తొలగించే పరిస్థితి వస్తే.. ఇతర సంస్థల్లో నైనా తమకు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు కల్పించాలని కోరారు. లేదంటే సుమారు 17వేల కుటుంబాలు రోడ్డున పడతాయని, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లు తమకు న్యాయం చేయాలని కోరారు. త్వరలో ఈ సమస్యను వారిద్దరి దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు.

పలుకు బధిరుల పాఠశాలలో వసతి గృహం

ధవళేశ్వరం, ఆగస్టు15: జవహర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పలుకు బధిరుల ఆశ్రమ పాఠశాలలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు వసతి భవనాన్ని గురువారం కేఎస్ఎల్ హాస్పిటల్ అధినేత కీర్తి సుబ్బారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వాకర్స్ ఇంటర్నేషనల్-2025 అధ్యక్షురాలు ఎం.ప్రభావతి ముఖ్యఅతిథిగా విచ్చేయగా జవహర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఉండవల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లబ్ తరుపున ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ సెక్రటరీ ఎం.ప్రదీప్‌కుమార్, జిల్లా గవర్నర్ సీహెచ్ శివాజీ, కె.సత్యనారాయణ, తాతాజీ, ఎం.సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి వైపు దూసుకుపోదాం : మంత్రి దుర్గేష్



సెల్యూట్ : గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్



వినువీధుల ఎగరాలి జెండా..



చిన్నారుల దేశభక్తి



స్టాల్స్ పరిశీలన



రంగంపేట మండలం వడిశలేరు పాఠశాలలో డ్రోన్‌తో జెండా ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న నాయకులు, విద్యార్థులు



వందేమాతరం : 78వ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా జెండా ఎగురవేస్తున్న మంత్రి దుర్గేష్.. సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ తదితరులు

అంబరాన్నంటిన సంబరం

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 15 : జిల్లా వ్యాప్తంగా జెండా పండుగ ఘనంగా జరిగింది.. చిన్నా పెద్దా అందరూ జాతీయ జెం డాలు చేతబూని జైహింద్..జైహింద్ అంటూ నినాదాలు చేశారు. గ్రామగ్రామాన జెండాలను ఎగురవేశారు.మదిమదిలోనూ స్వాతం త్ర్య కాంక్షను నింపారు. ప్రతి ఒక్కరూ దేశభక్తితో ఊగిపోయారు. ఇదిలా ఉండగా రాజమహేంద్రవరం ఆర్ట్స్‌కళాశాల గ్రౌండ్స్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. కూట మి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలిసారిగా చేసే అతి పెద్ద కార్యక్రమం కావడంతో ఈ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. జాతీయ పతాకాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. అటుపై శాంతి కపోతాలను, మువ్వన్నెల బెలూన్లను మంత్రి దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ డి.నరసింహకిశోర్, కమిషనర్ కేతన్ గార్గ్ గాలి లోకి వదిలారు. అనంతరం జిల్లా పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. పోలీస్ పరేడ్‌ను ప్రత్యేకవాహనంలో పరిశీలన చేశారు. పోలీసుల కవాతు నుంచి వందనం స్వీకరించారు. డాగ్ స్క్వాడ్ శునకం గోల్డి మంత్రికి బొకే అందజేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశానికే ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేం దుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విజనరీ కలిగిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల సారథ్యంలో రాష్ట్రాన్ని వికసిత ఆంధ్రప్రదేశ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. అభి వృద్ధి సంక్షేమం రెండుకళ్లుగా ముందుకు సాగుతున్నామని గాం ధీజి కలలుగన్న గ్రామస్వ రాజ్యంసాధిస్తామన్నా రు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను సత్కరించారు. కార్యక్రమంలో జేసీ చిన రాముడు, కమిషనర్ కేతన్ గార్గ్,రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల ఆవరణలో చిన్నారుల ప్రదర్శన



జయహో..

ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం



విద్యార్థుల ప్రదర్శన



గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే ముప్పిడి పూలమాల

అవార్డు గ్రహీతలు వీరే..

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లాలో ఉత్తమ అధికారులకు అవార్డులను మంత్రి దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ అందించారు. 72 విభాగాల్లో 377 మందికి అవార్డులు అందజేశారు. కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, డీఆర్వో జి.నరసింహులు, ఆర్ డీవో ఏ.చైత్రవర్షిణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.లక్ష్మి శివజ్యోతి, ఆర్.కృష్ణ నాయక్,ఎం.మాధురి, ఆర్.వెంకటరమణ నాయక్, డీఎంహెచ్ వో వెంకటేశ్వరరావు, టూరిజం ఆర్‌డీ వి.స్వామినాయుడు, డీసీవో పి.శ్రీరాములు, జాయింట్ డైరెక్టర్ అండ్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎల్.అప్పల కొండ, డీఈవో కే.వాసుదేవరావు, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ టీవీఎస్ఎన్ మూర్తి, డీసీ హెచ్ఎస్ డాక్టర్ ఎన్‌పి.పద్మశ్రీ రాణి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, మార్కెటింగ్ అధికారి ఎం.సునీల్ వినయ్,డిస్ట్రిక్ట్ ఫిషరీష్ ఆఫీసర్ కెవి కృష్ణారావు, ఐసీడీఎస్ పీడీ కే.విజయకుమారి, డీఎల్‌డీవోలు పి.వీణాదేవి, వి శాంతామణి, ఈఈ బీహెచ్ఎల్ సందీప్ రెడ్డి, సెబ్ అదనపు ఎస్పీ వి.సోమశేఖర్ అవార్డులు తీసుకున్నారు. కలెక్టర్ కార్యాలయ సిబ్బంది ఐ.సత్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ ఎస్వీ.రమణప్రసాద్, ఈవోపీఆర్‌డీ యు.గంగరాజు, సీనియర్ అసిస్టెంట్లు రవికుమార్,వంశీ,విద్య జూనియర్ అసిస్టెంట్ డి.మణిశంకర్,నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సత్యవేణి, ఎస్ఈ ఐ.పాండురంగరావు, సిటీప్లానర్ జీవీఎస్ఎన్.మూర్తి, డిప్యూటీ కమిషనర్ ఎస్వీ.రమణ, సెక్రటరీ కేటీ.సుధాకర్, ఆర్వో సిహెచ్ శ్రీనివాసరావు,ఎంహెచ్‌వో డాక్టర్ వినూత్న, సిటిమిషన్ మేనేజరు పి.రవిశంకర్, ఇం జనీర్ షేక్ మదర్షా ఆలీ, డీఈఈ టి.చంద్రశేఖర్ తదితరులు అవార్డులు అందుకున్నారు. అగ్రికల్చర్ డిపార్టుమెంట్ నుంచి ఏడీ బీకే మల్లికార్జునరావు, బి.రాజారావు, డి.జాన్ పాల్, బి.తాతారావు, జె.వెంకట్రావు, ప్రభు , ఎం.సూర్యకళ, వి.గౌరి శంకర్, ఏడీ డాక్టర్ జి.మోస్ వెస్లీ, డాక్టర్ ఐ.స్వామి శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డి.భాస్కర్ కుమార్, సూపరింటెండెంట్ నగీనా బేగం, శ్రీనివాస్ అవార్డులు అందుకున్నారు. పోలీస్ శాఖలో జిల్లా పోలీస్ శాఖ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్ఆర్ రాజు, అడిషనల్ ఎస్పీ ఏఆర్ డి.ప్రభాకర్, డీఎస్పీలు అంబికా ప్రసాద్, కే.శ్రీనివాసు లు, కేభాస్కరరావు, సీఐ వి.శ్రీనివాసరావు, ఎస్ఐలు ఎంఆర్.ఆలీ ఖాన్, పి మనోహర్, టి.కృష్ణసాయి. ఏఎస్ఐలు పి.వెంకటేశ్వరావు, కే.రుకుమంతరావు, ఆరని మణికంఠ, ఎస్‌కే.సలీం, ఎస్.కృష్ణారావు, వి.కృష్ణ, డీవీ.రమణ, ఈ.రాంబాబు, సీ హెచ్.బాలాజీ. ఏ.భీమేశ్వరావు, కె.దివ్సింగ్ నాయక్, సీహెచ్.భవనారెడ్డి, జి.రవికుమార్, డి.వెంకట్రావు, బీవీ.రాయుడు, కే.శ్రీనివాసరావు, జీఎస్.రామకృష్ణ, వి.రాము, ఎంవీ.రమణ, ఎస్.శ్రీనివాసరావు, బి.సూర్యఅప్పారావు, ఏ.ప్రసాద్, రమణ, పి.శేషగిరిరావు, కే.రాజకుమార్, చంద్రశేఖరరావు,ఏజీఎస్.శ్రీనివాస్,కే.చెన్నయ్యబాబు,మహేశ్వరి,కానిస్టేబుళ్లు ఎం.శ్రీను,పి.రఘు, బి.శివచంద్రశంకర్,ఎం.స్వామి, టీవీ.సత్యనారాయణ,వెంకటేశ్వరావు, రాజశేఖర్, వెంకటేశ్వరరావు,వెంకటేశ్వరరావు అవార్డులు అందుకున్నారు.



జిల్లాలో ప్రథమస్థానం సాధించిన వ్యవసాయ శాఖ శకటం

ఆకట్టుకున్న ప్రదర్శనలు

తొమ్మిది ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ప్రభుత్వ శాఖల ప్రగతిపై శకటాలు ప్రదర్శించారు. ప్రథమ స్థానంలో వ్యవసాయ శాఖ శకటం, ద్వితీయ స్థానంలో రుడా శకటం, తృతీయ స్థానంలో వైద్య ఆరోగ్యశాఖ శకటం నిలిచాయి. మెప్మా, జిల్లా గ్రామీణ నీటి సరఫరా, పశుసంవర్ధక శాఖ, హార్టికల్చర్, పాఠశాల విద్య జిల్లా నీటి యాజమాన్య శాఖ ల శకటాలు ప్రదర్శించారు. వాటితో పాటు మత్స్యశాఖ, పౌరసరఫరాలు, సహకార, బ్యాంక్, పరిశ్రమలు తదితర శాఖల స్టాల్స్ ఏర్పాటు చేశారు. జాతీయ స్ఫూర్తిని పెంపొందించేలా పలు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గాంధీ నగర్ మునిసిపల్ స్కూల్, ట్రిప్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్, బొమ్మూరు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ పాఠశాల, అక్షరశ్రీ స్కూల్, బీసీ వసతి గృహం బొమ్మూరు, సూర్యదీప్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి.



విద్యార్థులకు ఉత్తమ ప్రదర్శన అవార్డులు అందజేస్తున్న మంత్రి, కలెక్టర్





72 విభాగాల్లో 377 మందికి ఉత్తమ అవార్డులు

స్వాతంత్ర్య దినోత్సవం అంటే అందరికీ పండగే.. జనంతో పాటు జిల్లా వ్యాప్తంగా అధికారులకీ పండగే. ఎందుకంటే ఆ ఏడాది వారందించిన సేవలకు గాను ఉత్తమ అవార్డులు అందజేసి ప్రశంసిస్తారు. ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా 72 విభాగాల్లో ఉత్తమ సేవలందించిన 377 మంది అధికారులు, సిబ్బందిని అవార్డులకు ఎంపిక చేశారు. ఈ మేరకు ప్రత్యేక వేదికపై పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ అవార్డులు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా అధికారులంతా హాజరై అవార్డులు అందుకున్నారు.



రాజమండ్రిలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



రాజానగరం పీహెచ్‌సీ వద్ద చిన్నారులతో ఎమ్మెల్యే బత్తుల



నిడదవోలు టీడీపీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే శేషారావు



పోతవరంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి



రామవరంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి



సౌత్ జోన్ డీఎస్పీగా భవ్య కిశోర్ బాధ్యతల స్వీకరణ

రాజమహేంద్రవరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): సౌత్ జోన్ డీఎస్పీగా భవ్య కిశోర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం ఎస్పీ నరసింహకిశోర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. పల్నాడు జిల్లా రేణిగుంటలో ఎస్‌డీపీవోగా విధులు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్, ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి ప్రాధాన్యం ఇస్తామన్నారు. జోన్‌లోని ఇబ్బందికర ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిరంతర నిఘా ఉంటుందన్నారు. రాత్రి వేళల్లో గస్తీని పటిష్టం చేస్తామని వెల్లడించారు.



కుమ్మేసిన వాన..

భానుడు గురువారం ఉదయం నుంచి తన ప్రతాపం చూపాడు.. దీంతో జనం ఉక్కిరి బిక్కిరి అయ్యారు. ఇదేం ఎండరా బాబూ అంటూ ఆపసోపాలు పడ్డారు. సాయంత్రం 5 గంటల వరకూ ఎక్కడా భానుడు తగ్గలేదు.. అయితే ఆ తరువాత ఒక్కసారిగా వాతావరణంలో మార్పువచ్చింది.. ఆ వెంటనే వరుణుడు నేనున్నానంటూ వచ్చేశాడు.. కుమ్మేశాడు.. ఏకంగా గంట సేపు వదలకుండా వానకొట్టింది. దీంతో జనం తడిచిముద్దయ్యారు.



పువ్వులకు గిరాకీ

పెరవలి, ఆగస్టు 15 : పువ్వులకు ఎక్కడలేని డిమాండ్ వచ్చింది.. శ్రావణ శుక్రవారం సందర్భంగా కడియం, కాకరపర్రు పూల మార్కెట్లలో సందడి నెలకొంది.జిల్లాలో కడియం, కాకరపర్రు పూల మార్కెట్లకు మంచి పేరుంది. వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారులు ఇక్కడకు వచ్చి పూలు కొనుగోలు చేసుకుని వెళుతుంటారు. చుట్టు పక్కల వివిధ రకాల పూలు సాగు చేయంతో పాటు దూర ప్రాంతాల నుంచి కూడా పువ్వులు దిగుమతి చేసుకుని ఇక్కడ విక్రయిస్తూ ఉంటారు. ఈ రోజు పూల మార్కెట్‌లో ధరలు కనకాంబరం కేజీ రూ.2 వేలు, జాజులు రూ.1500, పసుపు చామంతి కేజీ రూ.350, పసుపుబంతి, ఎరుపు బండి కేజీ రూ.80, గులాబీలు రూ.250 రేటు పలుకుతున్నాయి. కాకరపర్రుకు చెందిన హోల్ సేల్ పూల వ్యాపారి సంగీత నాగు మాట్లాడుతూ శ్రావణ మాసం ఆరంభంతోనే పూల ధరలు బాగా పెరిగాయి. ఆషాఢ మాసంలో అంతంతమాత్రంగా ఉన్న ధరలు ప్రస్తుతం రెండు,మూడు రెట్లు వరకు పెరిగాయి.

నేడు జాంపేట అర్బన్ బ్యాంక్ నామినేషన్ల స్వీకరణ

రాజమహేంద్రవరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రవరం కేంద్రంగా రెండో ముఖ్యమైన జాంపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకవర్గం ఎన్నికల ప్రక్రియ ఆరంభమైంది.శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ నామినేషన్లు స్వీకరిస్తామని రాజమహేంద్రవరం డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్, ఎన్నికల అధికారి ఎం.జగన్నాథరెడ్డి తెలిపారు.17న పరిశీలిస్తామని, 18న ఉపసంహరణకు తుది గడువు అన్నారు. అదే రోజు పోటీదారులకు గుర్తులు కేటాయిస్తామని చెప్పారు.25న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ జరుగుతుందని, 26న ఎస్‌కేవీటీ కళాశాలలో ఓట్లను లెక్కిస్తామని చెప్పారు. 27న చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందన్నారు.జాంపేట ప్రధాన బ్యాంక్ కార్యాలయంలోనే నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. మొత్తం 12 మంది డైరెక్టర్లను ఓటర్లు ఎన్నుకుంటారన్నారు. బ్యాంక్‌లో సుమారు 32 వేలకు పైగా ఓటర్లు ఉన్నారన్నారు. ప్రధాన బ్రాంచి జాంపేట కాగా మోరంపూడి, ధవళేశ్వరం, సీతంపేట,అనపర్తి, గోకవరం, పెద్దాపురం, కాకినాడ ఏలూరు,కొవ్వూరుల్లో మొత్తం 10 బ్రాంచిలు ఉన్నాయన్నారు.బ్యాంక్ పరిధిలో బ్రాంచిలను మూడు నియోజకవర్గాలుగా విభజించారు.చైర్మన్ రేసులో బొమ్మన జయకుమార్ ఉన్నారు. ఆయన ప్రస్తుత చైర్మన్‌గా ఉన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే ముప్పిడి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు, ఆగస్టు 15: ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఆయన కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లోని అన్న క్యాంటిన్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమణి రామకృష్ణారావు, అర్బన్‌బ్యాంకు చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, సూర్యదేవర రంజిత్, దాయన రామకృష్ణ, వట్టికూటి వెంకటేశ్వరరావు, పొట్రు శ్రీనివాసరావు, యనమదల సుబ్రహ్మణ్యం, మద్దిపాటి సత్యనారాయణ, ఎంపీపీ కాకర్ల నారాయుడు, కురుకూరి బుజ్జి, కాకర్ల బ్రహ్మాజీ, యలమర్తి రాంబాబు, బేతిన నారాయణ, గెల్లా సురేష్‌తోపాటు నియోజకవర్గంలోని మూడు మండలాల నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాల పంపిణీ



నగదు ప్రోత్సాహకాలను అందజేస్తున్న కెనరా బ్యాంకు సిబ్బంది

కొవ్వూరు, ఆగస్టు 15: ప్రతిభావంతులైన విద్యార్థులకు కెనరా బ్యాంకు నగదు ప్రోత్సాహకాలను అందజేసింది. కెనరా బ్యాంకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా గురువారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 5వ నుంచి 10వ తరగతి వరకు ప్రతి తరగతిలో ప్రతిభ కనబర్చిన ఒక విద్యార్థికి బీఆర్ అంబేడ్కర్ కెనరా విద్యాజ్యోతి స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. బ్యాంకు మేనేజర్ పద్మావతి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 7457 కెనరా బ్యాంకు బ్రాంచిల్లో సుమారు రూ.17.90 కోట్లు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రామానుజన్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

చోడవరంలో శతాధిక వృద్ధురాలి మృతి



నల్లజర్ల, ఆగస్టు 15: నల్లజర్ల మండలం తూర్పుచోడవరం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు చోడసాని అచ్చాయమ్మ(102)గురువారం మృతి చెందారు. ఈమె భర్త చోడసాని పేద సత్యనారాయణ(102)ఏళ్ల వయస్సులో ఎనిమిదేళ్ల క్రితం మృతి చెందారు. వీరికి నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉండగా వంద మంది వరకూ మనవలు, మునిమనవలు, కుటుంబ సభ్యులు ఉన్నారు. కాగా అచ్చాయమ్మ జనసేన పార్టీ మండలాధ్యక్షుడు చోడసాని బాపిరాజుకు తల్లి. దీంతో మండలంలోని జనసైనికులు, కూటమి నాయకులు ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు.

అవయవదాతకు అభినందన

నల్లజర్ల, ఆగస్టు 15: అవయవదానం చేసేందుకు ముందుకు వచ్చిన వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జీవీవీ ప్రసాద్‌ను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, జడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు అభినందించారు. గురువారం నల్లజర్ల పీహెచ్‌సీకి విచ్చేసిన వారిద్దరూ మాట్లాడుతూ ప్రసాద్‌కు తీసుకున్న నిర్ణయం అనేక మంది ప్రాణాలను కాపాడుతుందన్నారు. అన్ని పీహెచ్‌సీల్లో ఉద్యోగులకు అవయవదానంపై అవగాహన కల్పించాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు అవయవదానం కోసం నమోదు చేసుకోవచ్చన్నారు.

ఘనంగా ఆండ్రూ అనీల్ పుట్టినరోజు



గౌరీపట్నంలో కేకు కట్ చేస్తున్న ఆండ్రూ అనీల్

దేవరపల్లి, ఆగస్టు 15: టీడీపీ మండలాధ్యక్షుడు ఆండ్రూ అనీల్ పుట్టినరోజు గురువారం ఘనంగా నిర్వహించారు. గౌరీపట్నంలో తన స్వగృహం వద్ద పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆండ్రూ వెంకటేశ్వరరావు, గన్నమని హరికృష్ణ, కొఠారు ధ్రువకాంత్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

దేవరపల్లి, ఆగస్టు 15: దేవరపల్లిలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా కల్యాణం నిర్వహించారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, సుజాత దంపతులు పీటలపై కూర్చుని కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాసరావుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఫలాలు ప్రతిబింబించాలి

పీడీజే గంధం సునీత



స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న పీడీజే సునీత

రాజమహేంద్రవరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలాలను నేడు అనుభవిస్తున్నామని, అందరం వారికి రుణపడి ఉంటామని.. ఆ స్ఫూర్తి ప్రతి కోర్టులోనూ ఉండే విభాగాల్లో ప్రతిబింబించే విధంగా ఉండాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టు ఆవరణలో గురువారం ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి, దసరా, దీపావళి పండుగల మాదిరిగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనందకరమన్నారు.జ్యుడీషియల్ ఎం ప్లాయిస్ అసోసియేషన్ హాలులో జిల్లా కోర్టు పరిపాలన అధికారి ప్రసన్నకుమారి, జిల్లా కోర్టు ఆవరణలోని హాలులో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తవ్వత వీరేంద్రనాథ్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కోర్టుల సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన స్వాతంత్ర్య వేడుకలు

మధురపూడి విమానాశ్రయం వద్ద ప్రత్యేక అలంకరణ

కోరుకొండ, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం మధురపూడి విమానాశ్రయం వద్ద ప్రత్యేక అలంకరణ చేశారు. విమానాశ్రయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఈ సందర్భంగా విమానాశ్రయ డైరెక్టర్ జ్ఞానేశ్వర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ సిబ్బందితో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విమానాశ్రయంలో పని చేసే సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా కాకినాడలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు మధురపూడి విమానాశ్రయానికి యంకు విచ్చేసిన జనసేన అధినేత, డిప్యూటీ సీఎం కొణిదల పవన్‌కల్యాణ్‌కు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా 'కల్కి' 50 రోజుల పండుగ

రాజమహేంద్రవరం కల్చరల్ ఆగస్టు 15: ప్రభాస్ నటించిన కల్కి చిత్రం 50 రోజుల వేడుకను గురువారం సిటీ ప్రభాస్ ఫాన్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక అశోక థియేటర్ ఆవరణలో ప్రభాస్ అభిమానులు, థియేటర్ యాజమాన్యం సమక్షంలో కేక్ కట్ చేశారు. ఫ్యాన్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.డేవీ ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల రూ.1200 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించిన సినిమా కేవలం కల్కి మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డి.మురళీకృష్ణ, పవన్‌కుమార్, దిలీప్, గోపాల్, రెబెల్ శ్రీను, రవి, నాని తదితరులు పాల్గొన్నారు.



కొవ్వూరు స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే ముప్పిడి, సబ్ కలెక్టర్ శ్రీవాస్తవ



తాళ్లపూడిలో గాంధీ విగ్రహం వద్ద స్వాతంత్ర్య వేడుకలు



చాగల్లులో జెండా వందనం చేస్తున్న తహశీల్దార్ మెరికమ్మ

మువ్వన్నెల రెపరెపలు

- వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- జాతీయ నాయకుల విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులు
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

కొవ్వూరు, ఆగస్టు 15: ఎంతోమంది ప్రాణాలు త్యాగంచేసి సాధించిన స్వాతంత్ర్య ఫలాలను ప్రతిఒక్కరికి అందించాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. 78వ స్వాతంత్ర్య వేడుకలను పలుచోట్ల గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన నాయకులను, వారి త్యాగాలను గుర్తుచేశారు. వారి విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలతో నివాళులర్పించారు. కొవ్వూరు కోర్టు ప్రాంగణంలో ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి జీవీఎల్ సరస్వతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో 2వ అదనపు మేజిస్ట్రేట్ జి.సాయికృష్ణ, న్యాయవాదులు, గుమస్తాలు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యాలయ ప్రాంగణంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏవో జీఎస్ఎస్. జవహర్‌బాజీ, కార్యాలయ ఉద్యగులు పాల్గొన్నారు. అభ్యాస పాఠశాల, తహశీల్దార్ కార్యాలయం, పారా మిలటరీ మాజీ సైనిక ఉద్యోగుల వెల్ఫేర్ కార్యాలయం, జూనియర్ కళాశాల, మున్సిపల్ కార్యాలయాల్లో ఎమ్మెల్యే ముప్పిడి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమాల్లో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంటమణి రామకృష్ణారావు, మద్దిపట్ల శివరామకృష్ణ, పొట్రు శ్రీనివాసరావు, యనమదల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. కొవ్వూరు మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ బావన రత్నకుమారి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పతాకావిష్కరణలో కమిషనర్ కె.డానియేల్ జోసఫ్, మేనేజర్ జి.రాధాకృష్ణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ పి.విశ్వం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎస్‌ఐ కె.జగన్మోహనరావు, సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.సుశీల ఆధ్వర్యంలో ఎంపీపీ కాకర్ల నారాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. ఏబీఎన్ పీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎన్‌వీ సుబ్బారావు జెండాను ఎగురవేశారు. టోల్‌గేట్ వద్ద జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, హోలీ ఏంజెల్స్ పాఠశాలలో కరస్పాండెంటు నెల్సన్ ఆంటోని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జె.సునీత జాతీయ జెండాను ఎగురవేశారు. హోలీ ఏంజెల్స్ విద్యార్థులు మువ్వన్నెల జెండాలతో అలంకరించిన సైకిళ్లపై త్రివర్ణ పతాకాలతో పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. స్థానిక మున్సిపల్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీమాతా సేవా ట్రస్టు ఆధ్వర్యంలో వ్యవస్థాపకుడు నండూరి సూర్యసత్యనారాయణ నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు జీవీవీ సుబ్రహ్మణ్యం, నండూరి శరత్, హెచ్‌ఎం గంగభవాని తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ రవీంద్రనాథ్ జాతీయ పతాకాన్ని ఎగురవేయగా రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో టి.వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు పతాకావిష్కరణ చేశారు. పోలీసుస్టేషన్ వద్ద ఎస్‌ఐ టి.రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గాంధీబొమ్మ సెంటరులో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆర్యవైశ్య ప్రముఖుడు సింహాద్రి జనార్ధన్ ముఖ్యఅతిథి గా విచ్చేసి పతాకాన్ని ఎగురవేశారు. మజీదు వద్ద జరిగిన కార్యక్రమానికి ఏఎస్‌ఐ ప్రసాదుబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆటోయూనియన్ సభ్యులతో మాట్లాడారు. అన్నదేవరపేట ప్రభు త్వ ఉన్నత పాఠశాలలో ఏస్ఎంసీ చైర్మన్ ఉప్పే బంగారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉత్తమ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. టీడీపీ నాయకుడు అల్లూరి విక్రమాదిత్య, యువగళం సభ్యులు పాల్గొన్నారు. కాగా వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వద్ద జెండా వందనం వివాదాస్పదమైంది. ప్రోటోకాల్ పాటించకుండా ఓ రాజకీయ నాయకుడితో పతాకావిష్కరణ చేశారని కళాశాల కమిటీ చైర్‌పర్సన్ ఎస్.రమాదేవి, సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు ఆరోపించారు. ఈ విషయమై ప్రిన్స్‌పాల్‌పై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశామన్నారు.

చాగల్లు: స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎం.మెరికమ్మ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ వీరాస్వామి జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు పొందిన ఎంపీడీవో ఎన్.బుజ్జిని కార్యాలయ సిబ్బంది అభినందించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ పి.నాగరాజు, చాగల్లు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ యు.మనశ్శాంతి, నెలటూరు పంచాయతీ వద్ద సర్పంచ్ యడ్లపల్లి ఉమారజని జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతీయజెండాతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. కార్యదర్శి ఎంఈపీ నెహ్రూ, టీడీపీ నాయకులు రకారావు, ఈడుపుగంటి మురళి, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.పావని, హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు పి.వీ రాజు జెండా పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీరాజరాజేశ్వరి విద్యాలయంలో ఐ.కళ్యాణ్ జాతీయజెండాను ఆవిష్కరించగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఏవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. జెడ్పీ కోడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. చాగల్లులోని బీజేపీ జెండా స్తూపం వద్ద పార్టీ నాయకులు తాళ్లూరి వరప్రసాద్, మద్దుకూరి సురేష్ ఆధ్వర్యంలో, కోరంగివారి సెంటర్‌లో ఆర్యవైశ్య మహిళ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. కొల్లేపర మహలక్ష్మి జాతీయజెండాను ఎగురవేశారు. మార్కొండపాడులో సుంకవల్లి వెంకన్నచౌదరి, తాలూకా రైస్‌మిల్లర్స్ సంఘం అధ్యక్షుడు సుంకవల్లి రమేష్, సర్పంచ్ పోసికుమారి పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుడు బి.అమ్మన్నను సన్మానించారు. మల్లవరంలో సర్పంచ్ కోడూరి లక్ష్మి సుభాషిణి, ఉపసర్పంచ్ కాశిగంగాధరరావు పాల్గొన్నారు. గాంధీ ఆశ్రమంలో సర్వోదయమండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఇందుకూరి ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్ల: మండలంలో పలు గ్రామాల్లో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, జడ్పీ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ నాయకుల స్ఫూర్తితో విద్యార్థులు తమ భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా పనిచేసి దేశ ప్రగతికి కృషి చేయాలన్నారు. కార్యక్రమాల్లో పసుమర్తి రతీష్, ఉప సర్పంచ్ ఏలేటి సత్యనారాయణ(జేడీ)యద్దనపూడి బ్రహ్మరాజు, టీడీపీ మండలాధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, కోరా కన్నయ్య, అబ్బూరి నరేష్, ఎంఎస్, గన్నమనేని వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు గోపి గోవర్దన్, పోతవరం సొసైటీ కార్యదర్శి కావూరి శ్రీను, ఎస్ఎంసీ చైర్మన్లు క్రాంతి, గుదే సుశీల, వల్లూరి సత్తిపండు, ఆలపాటి రామకృష్ణ, చీపురుగూడెంలో జరిగిన కార్యక్రమంలో గుళ్ళపూడి వెంకటరత్నం, చెల్లు పెద్దరామన్న, చెల్లు సుబ్రహ్మణ్యం, కూసంపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కాగా పోతవరం కొత్తపేట వాసుల వాంఛ నెరవేరింది. వైసీపీ ప్రభుత్వంలో కాలనీలో మూత పడిన ప్రాథమిక పాఠశాలను గురువారం ఎమ్మెల్యే మద్దిపాటి పునః ప్రారంభించారు. ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి ఈ ఏడాది నుంచే క్లాసులు ప్రారంభమయ్యే కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పెరవలి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కార్చెర్ల సీతారామ్ ప్రసాద్ పతాకాన్ని ఎగురవేశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో రమేష్ తదితరులు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అచ్యుతకుమారి, పోలీసుస్టేషన్ వద్ద ఎస్‌ఐ అప్పారావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కానూరు, నడిపల్లి, తీపర్రు, కాకరపర్రు, అజ్జరం, నడిపల్లి, నల్లాకుల వారి పాలెం, ముక్కామల, ఖండవల్లి, అన్నవరప్పాడు తదితర గ్రామాల్లో పంచాయతీల వద్ద సర్పంచ్‌లు, పాఠశాలలు విద్యా కమిటీ చైర్మన్‌లు, సొసైటీలు వద్ద సెక్రటరీలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తీపర్రులో ఆర్యవైశ్య ప్రముఖుడు గ్రంధి రాము విద్యార్థులకు గొడుగులు పంపిణీ చేశారు. అలాగే టీడీపీ, జనసేన కార్యాలయాలు, గ్రంథాలయాల వద్ద పతాకాలను ఎగురవేశారు. సింహాద్రి సత్యనారాయణ, ప్రత్తిపాటి ప్రసాద్‌కుమార్, నందమూరి నారాయణరావు పాల్గొన్నారు. కాగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెరవలి పశువైద్యులు డాక్టర్ వి.శరన్ ఫణీంద్ర, జూనియర్ వెటర్నరీ అధికారి సోమేశ్వరి, మండల సర్వేయర్ ఏవీఎస్ గోపాలకృష్ణ, ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు. ఉత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టర్ మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. కాకరపర్రు, కానూరు పంచాయతీల వద్ద పారిశుధ్య కార్మికులను సన్మానించారు.

గోపాలపురం: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.ప్రదీప్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ఏసీడీపీవో పద్మావతి పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

నిడదవోలు: నిడదవోలులోని టీడీపీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. దేశానికి స్వాతంత్ర్యం అందించిన మహనీయులను స్మరించుకోవాలని, వారి ఆశయ సాధనకు అందరు నడుం బిగించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల దేశభక్తి గీతాలు శ్రోతాలను అలరించాయి. కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు, తిరుపతి సత్యనారాయణ, వెలగన సూర్యారావు, మారిశెట్టి అమ్మిరాజు. తీపర్తి వీర్రాజు పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుబ్బారావు ఎగురవేశారు. చారు. దేశ ప్రజల కోసం ఆలోచన చేసేది కాంగ్రెస్ మాత్రమేనని, కాంగ్రెస్‌తోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో చిన్నం మురళీకృష్ణ, హీరా లాల్, ఖాసీమ్, భావన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కేవీకే దుర్గారావు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ రాజ్యలక్ష్మి, పంచాయతీ కార్యాలయం వద్ద కడిమి వీరకుమారి, పాఠశాలల వద్ద విద్యాకమిటీ చైర్మన్‌లు, హెచ్‌ఎంలు జెండాలను ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ బాలసురేష్, జనసేన పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జి సువర్ణరాజు, గౌరీపట్నంలో టీడీపీ మండలాధ్యక్షుడు ఆండ్రూ అనీల్, టీడీపీ నాయకులు గన్నమని హరికృష్ణ, గద్దే సుబ్రహ్మణ్యం, కరుటూరి శ్రీనివాస్, సంగాయిగూడెం సర్పంచ్ కరుటూరి ఉషారాణి, శ్రీనివాస్ జాతీయ పతాకాలను ఎగురవేశారు.

ఉండ్రాజవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి, తహశీలార్ కార్యాలయంలో తహశీలార్ పీఎన్‌డీ ప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ అప్పలరాజు, పీహెచ్‌సీలో డాక్టర్ ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, పాఠశాలల వద్ద ఎస్ఎంసీ చైర్మన్లు జాతీయ జెండాలను ఎగురవేసారు. పాలంగి పంచాయతీ వద్ద జరిగిన వేడుకల్లో పారిశుధ్య కార్మికులను పూలమాలలతో సత్కరించి, నగదు బహుమతులను అందజేశారు. పలు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు బహూకరించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



నల్లజర్ల: పోతవరం హైస్కూల్లో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు



పెరవలిలో జాతీయ నాయకుల చిత్రపటాలకు నమస్కరిస్తున్న ఎంపీపీ



గోపాలపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వేడుకలు



నిడదవోలులో జెండా ఎగురవేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సుబ్బారావు



దేవరపల్లిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ దుర్గారావు



కొవ్వూరు కోర్టు వద్ద జెండా వందనం చేస్తున్న సివిల్ జడ్జి సరస్వతి



స్వాతంత్ర్య వేడుకల్లో కొవ్వూరు టౌన్ పోలీసుస్టేషన్ సిబ్బంది

ఓర్పు, సాధనతో విజయం తథ్యం: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, ఆగస్టు 15: స్థానిక నన్నయ విశ్వవిద్యాలయంలో ఇన్‌చార్జి వీసీ ఆచార్య వై.శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రతి విజయం వెనుక ఎంతో ఓర్పు, సాధన ఉంటుందన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ క్యాంపస్‌తో బాటు అనుబంధ కళాశాలల విద్యార్థులు దేశభక్తి గీతాలాపన, నృత్యప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొన్న తణుకు ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాల విద్యార్థిని ఈ.గీతికాదేవికి వీసీ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. అలాగే వర్శిటీలో నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.



జెండా ఎగురవేస్తున్న శ్రీనివాసరావు

ఉత్తమ సేవకులకు పురస్కారాలు

కొవ్వూరు, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులను ఉత్తమ సేవా పురస్కారాలతో సత్కరించారు. రాజమహేంద్రవరంలో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకలలో పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో సత్కరించారు. కొవ్వూరు సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, ఆర్ఎంసీ యూనిట్-1 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్.వెంకటరమణ నాయక్, డీఎల్‌డీవో పి.శాంతామణి, పట్టణ రూరల్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ ఎస్.కృష్ణారావు, కొవ్వూరు సబ్‌కలెక్టర్ కార్యాలయ డిప్యూటీ తహశీల్దార్ వీవీఎల్ ప్రశాంతి, జూనియర్ అసిస్టెంట్ ఎం.రవితేజ, ఏఎంసీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎస్.సూర్యకళా మాధురి, వాడపల్లి పశువుల ఆసుపత్రి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జి.సోమశేఖర్, ఆర్టీసీ కండక్టర్ ఎండీ కరీముల్లా, బీసీ హాస్టల్ వార్డెన్ ఆర్.చిరంజీవి, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ ఎం.సునీత, డివిజనల్ సహకార అధికారి కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ ఆర్‌వీ సాయిప్రశాంత్, కొవ్వూరు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ కె.సాయికిరణ్, పెనకనమెట్ట ఉద్యానవన అసిస్టెంట్ రాపాక పోశారావు, హౌసింగ్ ఈఈ జి.పరశురామ్, మెప్మా సీవో బి.సుజాత, డీఎల్‌డీవో కార్యాలయ టైపిస్టు బి.థామస్‌ప్రవీణ్, ఏపీఎస్ఎస్‌డీసీ ఈఎస్‌సీ కోఆర్డినేటర్ పి.సాయిమౌనిక, సబ్ ట్రెజరి షరాబ్ ఐ.నాగమణి పురస్కారాలు అందుకున్నారు.

ఉండ్రాజవరం: జిల్లా ఉత్తమ ఈవోపీఆర్‌ఆర్డీగా ఉండ్రాజవరం ఈవోపీఆర్‌ఆర్డీ జేడీవీ ప్రసాద్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా యానను ఎంపీడీవో కృష్ణంరాజు, తహశీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. అలాగే పసలపూడి ఇరిగేషన్ లాక్ సూపరింటెండెంట్ ముప్పిడి విజయకుమార్ జిల్లా జలవనరుల శాఖ ఉత్తమ ఉద్యోగిగా ఆ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, భీమవరం కలెక్టర్ నాగమణి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

నల్లజర్ల: నల్లజర్లలో వీఆర్‌ఏగా పనిచేస్తున్న షేక్ సర్దార్ ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను రెవెన్యూ అధికారులు, సహచర ఉద్యోగులు తదితరులు అభినందించారు.

దేవరపల్లి: పల్లంట్ల గ్రామానికి చెందిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల చైర్మన్, రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ దంపతులను ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యేలు ముప్పిడి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అభినందించారు.

నిడదవోలు: నిడదవోలు మండల తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జి.సోమేశ్వరరావు రెవెన్యూ శాఖలో విశేష సేవలు అందించినందుకు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను రెవెన్యూ ఉద్యోగులు, పలువురు ప్రముఖులు అభినందించారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఈవోపీఆర్డీ ప్రసాద్



ప్రశంసాపత్రం అందుకుంటున్న నల్లజర్ల వీఆర్ఏ సర్దార్



ప్రశంసాపత్రం అందుకుంటున్న బలుసు సత్యనారాయణ



ప్రశంసాపత్రం అందుకుంటున్న సోమేశ్వరరావు